647) బౌళి

ప॥ కమ్మరపు జీవునికిని ఇది కారణమేమియు లేదట।
ఇమ్ముల రాజూ నెరగని వెట్టిట యెవ్వరికెక్కును నారాయణా॥

చ॥ యిలలో జీవునివిషయభోగమున నెందును బొరయనివాడవట।
చలమా యేల పుట్టించితి వీసంసారవారిధిని।
కలకాలము నీగర్భగోళమున గాపురముండగ నిటు చేసి।
ఫల మేమిగట్టుకొంటివి భావము దెలుపవే నారాయణా॥

చ॥ నడపెడి యీజగము లన్నియును నటనలు నీవటు తొలుతనే।
యెడయక యిందే వినోదించెదవు యెడ్డతనంబా నీకేమి।
జడియక నీవే సేసినచేతలు సర్వమును నిలుపగవలదా।
కడుగగనేటికి నెంగిలిబూరెట కడవేయనేల నారాయణా॥

చ॥ పరగినయీకర్మమార్గములు బంధహేతువని చెప్పితివి।
యిరవుగను వేదమార్గములు నేలా కాచుక తిరిగెదవు।
గరిమల శ్రీవేంకటేశ్వర యిచ్ఛాకల్పితములు యిన్నియు నీకు।
సరి నెరిగించితి వికనీచిత్తము సర్వేశ్వర వో నారాయణా॥